తుడా ఛైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి పట్టణాభివద్ధి సంస్థ(తుడా) ఛైర్మెన్ గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నిరాడంబరంగా బాధ్యతల స్వీకరణ ప్రక్రియ సాగింది. శనివారం తుడా కార్యాలయానికి చేరుకున్న మోహిత్ రెడ్డికి వీసీ హరికష్ణ, సెక్రటరీ లక్ష్మీ, ఇతర విభాగాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఛైర్మెన్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ, సెక్రటరీ, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తుడా అధికారులు, సిబ్బందితో పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తుడా ప్రతిష్టను ఇనుమడింప చేసేలా పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో తుడా ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన సీఎం జగనన్నకు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రత్యేకించి కతజ్ఞతలు తెలియజేశారు.

18న శ్రీనివాససేతు ప్రారంభం : భూమన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో చేపట్టిన ప్రతిష్టాత్మక శ్రీనివాస సేతు అన్ని పనులను పూర్తి చేసుకొని సెప్టెంబర్ 18న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని టీటీడీ చైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా మిగిలిన మూడు గెడ్డెర్లను అమర్చే ప్రకియకు టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ శనివారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడి చైర్మెన్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాస సేతు పనుల్లో భాగంగా మూడు దశల్లో పూర్తి చేసిన శ్రీనివాససేతును ప్రజలకి ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. తుది దశ పనులను మరో ఇరవై రోజుల్లో పూర్తి చేసి, మొత్తం శ్రీనివాస సేతును ప్రజలకు అందిస్తామని టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేసారు. శ్రీనివాససేతు చివరి దశ పనులు పూర్తి చేయడంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, టీటీడీ ఎస్.ఈ నాగేశ్వరరావు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, ఆప్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, ట్రాఫిక్ డి.ఎస్.పి నరసప్ప పాల్గొన్నారు.

టెంకాయలు కొట్టి పనులు ప్రారంభిస్తూ...

పనులు వేగవంతానికి పర్యవేక్షించాలి : కమిషనర్

తిరుపతి టౌన్ : ప్రజాభివద్ధి అవసరాల కోసం నిర్మిస్తున్న పనుల వేగవంతానికి నిరంతరం అధికారులు పర్యవేక్షించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి భవాని నగర్ ప్రాంతంలో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులను, అదేవిధంగా జబ్బార్ లే అవుట్ ప్రాంతంలో విస్తరిస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శనివారం పరిశీలించారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లు వేగవంతం చేయండి

తిరుపతి టౌన్ : తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్లు వేగవంతానికి కషి చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల పనుల పురోగతి, టి.డి.ఆర్ బాండ్లు పంపిణీపై శనివారం తన ఛాంబర్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతోసమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ టి.డి.ఆర్ బాండ్లు ఇంకా ఇవ్వని వారికి వెంటనే ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. రహదారుల అభివద్ధికి తమ స్థలాలను ఇచ్చినటువంటి యజమానులను ఎన్ని సార్లు కలిసైనా వారి భూములను రిజిస్ట్రేషన్ చేసేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 28న విద్యా దీవెన రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా నగరి నుండి ప్రారంభించ నున్నారు. ఈ నేపథ్యంలో సిఎం పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. 28న సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి 9.45 గంటలకు చేరుకుని అక్కడి నుండి 9.55 గంటలకు హెలికాప్టర్లో చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్లి అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం తిరిగి మధ్యాహ్నం 01.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 01.55 గం. లకు గన్నవరం తిరుగు ప్రయాణం కానున్నారని వారి భద్రత దష్ట్యా ఏ ఎస్ ఎల్ లో భాగంగా సంబంధిత అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై తిరుపతి జిల్లా కలెక్టర్ కె .వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి తో కలిసి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ కున్వర్ బహదూర్, ఏఎస్పీ కులశేఖర్, డిఎస్పీలు గిరిధర్ రవీందర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, జిల్లా రవాణా అధికారి సీతారామి రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ ఉదయ సంతోష్, ఫుడ్ ఇన్స్పెక్టర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లలో కలెక్టర్, ఎస్పి

భూనిర్వాసితులతో తహశీల్దార్ సమీక్ష

బిఎన్ కండ్రిగ : విశాఖ-చెన్నై కారిడార్ సంబంధించి నెలబల్లి నుండి కొత్తపాళెం, భవాని శంకరపురం మీదుగా పల్లమాల గ్రామం వరకు నిర్మించున్న ఫోర్ రోడ్డు భూసేకరణ కోసం పల్లమాల, కొత్తపాళ్లెం గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులతో నష్టపరిహారంపై తహసీల్దారు భార్గవి, భూసేకరణ డీటీ స్వామినాథు సమావేశం నిర్వహించారు. శనివారం స్థానిక తహస్తీల్దారు. కార్యాలయంలోని కొత్తపాళెం. పలమాల గ్రామానికి చెందిన 20 మంది రైతులకు సంబంధించి 18 ఎకరాలు రోడ్డు ఏర్పాటు కోసం భూసేకరణకై శుక్రవారం భూ నిర్వాసితులతో మాట్లాడి, వారి వద్ద నుండి భూముల రికార్డులను పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ-చెన్నై కారిడార్లో భాగంగా నెలబెల్లి ఎన్‌హెచ్ నుండి తొట్టంబేడు మండలంలోని గుమ్మిడిగుంట, గౌడమాల, బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పలమాల, కొత్తపాళెం, భవానీశంకరపురం, గ్రామాల్లో 9.5 కిలోమీటర్లు దూరం ఫోర్‌లైన్ రోడ్డు మంజూరు అయిందని తెలిపారు. పార్లైన్ రోడ్డు కోసం భూమిని కొల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకటసుబ్బయ్య, సర్వేయర్లు ప్రసాద్, మోహన్, వీఆర్ ఓ భాస్కర్ పాల్గొన్నారు.

'బెయిల్ పక్షులకు' బోర్డు సభ్యత్వమా? :నవీన్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమలలో బెయిల్ పక్షులకు బోర్డులో సభ్యత్వం ఇవ్వడం సిగ్గుచేటని రాయలసీమ పోరాట కమిటీ నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. చిన్నస్థాయి ఉద్యోగుల నుంచి పైస్థాయి ఉద్యోగుల వరకూ పొరబాటున ఎవరైనా తప్పు చేస్తే వారిపై వెంటనే టిటిడి ఉన్నతాధికారులు పోలీసు, విజిలెన్స్‌కేసులు పెట్టి జైలుకు పంపిస్తారన్నారు. బెయిల్‌పై విడుదలైనా తిరిగి విధుల్లోకి తీసుకోరన్నారు. ధర్మకర్తల మండలిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వ్యక్తులను మాత్రమే నియమించేలా దేవాదాయ శాఖలో చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కోట్ల మంది జనాభా ఉంటే ఏ ఒక్కరికీ కేరళ శబరిమలై ట్రస్టుబోర్డులో గానీ, షిర్డీ సాయిబాబా ట్రస్టు బోర్డులో గానీ సభ్యత్వం లేదన్నారు. టిటిడి బోర్డులో మాత్రమే ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారన్నారు. గుజరాత్‌కు చెందిన కేతన్ దేశాయ్‌కి రెండోసారి టిటిడి బోర్డులో అవకాశం కల్పించారని, గతంలో ఇతనిపై మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ హోదాలో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని, ఎనిమిది ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేశారన్నారు. అలాంటి వ్యక్తిని టిటిడి బోర్డులో నియమించడం ధర్మమా? అని ప్రశ్నించారు. అరవిందో ఫార్మా గ్రూప్ డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కాం లో నిందితుడిగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేయడం ఇటీవల అప్రూవర్ గా మారి బెయిల్ పై విడుదలైన అధికార పార్టీలో నెంబర్ 2 అల్లుడి సోదరుడికి టీటీడీ బోర్డులో సభ్యత్వం ఇవ్వడం దుర్మార్గమన్నారు. తిరుపతిలోని బ్రాహ్మణ సమాజం, ఆర్యవైశ్య సంఘం, దళిత సోదరులు టిటిడి బోర్డు సభ్యులుగా పనికిరారా? అని ప్రశ్నించారు. కళంకితులను వెంటనే తొలగించాలన్నారు.

టిటిడి బోర్డులో నేర చరితులను తొలగించాలి : బిజెపి

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో హిందూమత విశ్వాసాల పట్ల అంకితభావంతో పనిచేసే వారికి పాలక మండలి సభ్యులుగా అవకాశం ఇవ్వాలని, నేరచరితులకు అవకాశం ఇవ్వకూడదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. టీటీడీ పాలకమండలి సభ్యులను ఎంపిక చేయడానికి కోట్ల రూపాయల డబ్బు చేతులు మారిందని ఆరోపించారు.

దొంగోట్లు తొలగించే ప్రక్రియ చేపట్టాం : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్

రాష్ట్రంలో దొంగోట్ల పాపం టిడిపిదేనని, వాటిని తొలగించే ప్రక్రియ తమ హయాంలో చేపట్టామని, ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే పెద్ద ఎత్తున దొంగ ఓట్లు చేర్పించారని పెద్దిరెడ్డి అన్నారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు గనుల శాఖల సంబంధించిన అన్ని టెండర్లను పత్రికలకు ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి, ఓపెన్ టెండర్‌కి పిలిచి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని, దానికి సంబంధించిన పూర్తిస్థాయి లెక్కలన్నీ పత్రిక ముఖంగా వెల్లడించామని చెప్పారు. తిరుపతి మారుతీనగర్‌లోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర భూగర్భ గనుల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లు సాధిస్తామని, 2018-19 లో టిడిపి వాళ్లు హయాంలో 60 లక్షలు దొంగ ఓట్లు చేర్చారని, వాటిని తొలగించే పక్రియ చేపట్టామన్నారు. 36వేల దొంగ ఓట్లు కుప్పంలో చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎం నారాయణస్వామి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, పోకల అశోక్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

సిఎం సారూ... స్పందించండి..! : సిపిఎం

పుత్తూరు టౌన్ : సోమవారం నగరి నియోజకవర్గానికి విచ్చేసే సిఎం జగన్మోహన్‌రెడ్డి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు ఆర్.వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పవర్‌లూమ్ వర్కర్లకు తమిళనాడు తరహాలో 500 యూనిట్ల వరకూ ఉచితంగా ఇవ్వాలని, ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలన్నారు. ప్రతి గ్రామంలోనూ శ్మశాన వాటిక సమస్యలు ఉన్నాయన్నారు. పుత్తూరు మండలం గొల్లపల్లి దళితవాడ ఆలయ ప్రవేశ సమస్యను పరిష్కరించాలన్నారు. పోలాక్షమ్మ దేవుడు దళితవాడలో ఊరేగింపు జరగాలని, కమిటీలో దళితులకు చోటివ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని, పేదలందరికీ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. టిటిడిలో ఈవో, జెఇఒ పోస్టుల్లో ఎస్సీలకు అవకాశం ఇవ్వాలని, దళితులు సాగు చేసుకుంటున్న భూములకు వారికే పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని, ఆటో వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.

హెల్త్ కార్డులను ప్రారంభిస్తున్న పవిత్రారెడ్డి

ఎంజీఎంలో పేదలకు హెల్త్ కార్డులు : బియ్యపు పవిత్రా రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణంలోని ప్రముఖ ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సామాన్యులకు సైతం వైద్యం అందుబాటులో ఉందనీ, తూర్పు మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి పిలుపునిచ్చారు. ఎంజీఎం సంస్థల చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎంజీఎం ఆసుపత్రి లో శనివారం మెగా రక్తదాన శిబిరంను ప్రారంభించారు. ముఖ్య అతిధిగా హాజరైన పవిత్రారెడ్డి మాట్లాడుతూ భావితరాలను దష్టిలో పెట్టుకుని ఎంజీఎం ఆసుపత్రి నిర్మాణం జరిగిందన్నారు. ఆసుపత్రి భవనం కార్పొరేట్ స్థాయిలో ఉందని భావించి చాలామంది ఇక్కడ వైద్యం పొందేందుకు సంకోచిస్తున్నారనీ, కానీ ఇక్కడ పేదలు సైతం వైద్యం పొందే అవకాశం ఉందన్నారు. మల్లికార్జున నాయుడు జన్మదినాన రూ.40 వేలు విలువ చేసే ఫ్యామిలీ, సింగిల్ హెల్త్ కార్డులను రూ. 2499, రూ.999కే అందజేయడం శుభపరిణామమన్నారు. హెల్త్ కార్డుల ఫలితంగా ఉచితంగా మాస్టర్ హెల్త్ చెకప్ లు, మందులు, ల్యాబ్ పరీక్షలపై రాయితీలు పొందచ్చని సూచించారు. ఏడాదికి ఒక్కసారి లభించే హెల్త్ కార్డుల సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ, సంపూర్ణ ఆరోగ్యావంతులుగా జీవించాలని సూచించారు. అనంతరం వందమంది రక్తదానం చేశారు. ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య లక్ష్మి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వివేక్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

పుత్తూరు టౌన్ : ద్రౌపది సమేత శ్రీధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం సాయంత్రం మహారథోత్సవంపై శ్రీ ద్రౌపదీదేవి అమ్మవారు నూతన వస్త్ర విశేష అలంకరణతో ఊరేగించారు. ఈ కార్యక్రమాన్ని పుత్తూరు పట్టణ కమ్మ సోదరులు, మహారాజ పునర్నిర్మాణదాత వసంత తరుణకుమార్ కైలాసపుర గ్రామస్తులు వారిచే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, మాధవ నాయుడు, గాలి జీవరత్నం నాయుడు, బాబు, పట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

కుప్పం, సత్యవేడు ఎప్పటికీ ఒకటే : డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి - నాగలాపురం

కుప్పం, సత్యవేడు ఎప్పటికీ ఒకటే అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. నాగలాపురం మండలంలో రెండు కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా శనివారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ కుప్పం, సత్యవేడు ఎప్పటికీ ఒకేలా ఉంటాయని, ఈ రెండు ప్రాంతాల్లో ఎంత అభివద్ధి జరిగినా ప్రజల ఆలోచన విధానాల్లో మార్పు రాదన్నారు. సత్యవేడులో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగినంత అభివద్ధి ఎవరూ చేయలేదన్నారు. తన హయాంలో నియోజకవర్గంలో ఎంతో అభివద్ధి చేసినా తనను ప్రజలు ఓడించిన విషయంపై మంత్రి పెద్దిరెడ్డి చాలాసార్లు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసిందన్నారు ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికీ లబ్ధి పొందేలా పలు అభివద్ధి కార్యక్రమాలను అమలు చేశారన్నారు. గత ప్రభుత్వంలో శిలా ఫలకాలకే అభివృద్ధి పరిమితమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీహరి, జడ్పీ చైర్మన్ గోవిందప్ప, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, జడ్పీ ఫైనాన్షియల్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్, కన్వీనర్ అపరంజి రాజు, సర్పంచ్ సుధా చిన్నదొరై, ఎంపీపీ సింధు శ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్, వైయస్సార్ ట్రేడింగ్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ఎం సురేష్ పాల్గొన్నారు

స్వామి...కరుణించండి..!

అకడమిక్ కన్సల్టెంట్ల వినూత్న నిరసన

ప్రజాశక్తి - క్యాంపస్

'స్వామీ... కరుణించండి.. మాపై దయ చూపండి.. ఉన్నతాధికారులు మా హోదా మార్పు చేసేలా... మాకు న్యాయం చేసేలా చూడండి... ' అంటూ అకడమిక్ కన్సల్టెంట్లు శనివారం వినూత్న నిరసన తెలిపారు. శనివారం ఎస్వీయూలోని శ్రీజ్ఞానపద వేంకటేశ్వర స్వామికి వినతిపత్రం సమర్పించారు. ఒప్పంద అధ్యాపకులుగా పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ల హోదాను మార్పు చేస్తూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టు అని ఇవ్వాలని కోరుతూ శ్రీనివాస ఆడిటోరియం నుంచి పరిపాలనా భవనం వరకూ ర్యాలీ నిర్వహించారు. పరిపాలనా భవనం వరకూ చేరుకున్న నేతలు 'జగనన్నపై మాకు నమ్మకం ఉంది.. మాకు న్యాయం చేస్తారు' అంటూ నినాదాలు చేశారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకూ పరిపాలనా భవనం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శులు కల్లూరు కిషోర్‌రెడ్డి, ఐఎస్ కిషోర్, ఆనంద అమృతరాజ్ మాట్లాడుతూ 220 కుటుంబాల జీవితాలను కాపాడాలని, అధికారులకు కలలో కనిపించి 110 జీవో అమలు చేస్తూ, డిజిగ్నేషన్ మారుస్తూ శాలరీని పెంచేలా చూడాలన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలు 110 జీవో అమలు చేశారని, ఎస్వీయూలో మాత్రం కనీసం అకడమిక్ కన్సల్టెంట్ హోదాను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టుగా మార్పు చేసి అమలు చేసేందుకు అధికారులు సానుకూలంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేక అనారోగ్యం పాలవుతున్నారని, మనోవేదనతో ఇటీవలే ఇద్దరు మృతిచెందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసి ఓబులేసు, సురేష్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, కుమార్ రాజు, శివశంకర్, దాము, శివప్రసాద్, ప్రవీణ్, మల్లీశ్వరి, సునీత, రమణపాల్గొన్నారు.

చక్కనయ్యా...చందమామా...!

ప్రజాదృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

మనుష లందరికి మేనమామ ...చందమామా. చందమామపై అనేక కథలు పుంకాలు పుంకాలుగా ఉన్నాయి. అనేక సినిమాల్లో రకరకాలుగా పాటలు పాడారు. చక్కనయ్యా చందమామా ఎక్కడున్నావో..., జాబిలమ్మ నీకు అంత కోపమా..జాజిపూలపై జాలి చూపుమా.., చందమామాతో ఓ మాట చెప్పాలి, ఓ పాటపాడాలి...రావోయి చందమామా... మా వింతగాథ వినుమా..., చందమామా రావే...జాబిల్లి రావే.., చందురుని మించి అంద మొలకించు ముద్దుపాపాయివే... వెన్నెల రాత్రి... ఇది వెలుగుల రాత్రి...వెన్నెలైనా...చీకటైనా... ఇలా అనేక పాటలు మనకు సుపరిచితమే. నేడు చందమామ గురించి శాస్త్రీయంగా వాస్తవాలు కనిపెట్టేందుకు మరో ముందడుగు వేశారు భారతీయ శాస్త్రవేత్తలు. అందులో బాగంగా నిర్వహించిన చర్యల్లో చంద్రయాన్-3 విజయవంతం కావడంతో దేశం మొత్తం సంబరాలు జరుపుకుంది. ప్రపంచం మొత్తం శభాష్ భారత్ అంది. నగర, పట్టణ వాసులే కాదు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం చంద్రయాన్ -3 ఆసక్తిని రేకెత్తించి, చర్చించుకునేలా చేసింది. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు చంద్రయాన్-3, చందమామ గురించి చెప్పకున్న కొన్ని ముచ్చట్లు యాధాతథంగా....

అది తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని..పాకాల మండలంలో ఉన్న దేశవ్యాప్తంగా సుపరిచుతమైన మ్యాంగోనగర్ (దామల్ చెరుకు)కు సరిగ్గా మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న పచ్చిపాలపల్లి గ్రామం. ఊరుమద్యన రాగిచెట్టు కిందనున్న అరుగుకు పక్కన వీధి కుళాయి వద్ద సందేలాపూట అమ్మలక్కలు గుమిగూడారు. అప్పటి వరకు నిరంతరాయంగా బుడుక్కు బుడుక్కు మంటూ వీధికుళాయి ద్వారా ప్రవహించిన నీరు.. అప్పడే కరెంట్ ఆప్ కావడంతో తన ప్రవాహానికి కాస్త విశ్రాంతినిచ్చింది. వంటవార్పుల కోసం నీళ్లకొచ్చిన సుమారు డజను మంది ఆడపడుచులూ నీళ్లకోసం నిష్టోరంగా నిలుచోని ఉన్నారు. చేతిలో బకెట్, చంకలో బిందెతో అప్పడే అక్కడికి వస్తోంది బుచిరెడ్డి పాపయ్య శెనగసేనులో శెనిగిచెట్టు తొవ్వేందుకు వెళ్లిన పొట్టేటి ఎంకటలచ్చుమ్మ. వచ్చిరాగానే అక్కడున్న వాళ్లని పలకరించింది. ఏమే చినపాప అట్టజూస్తుండావు... నీల్రాలేదు. ఆ మాటకు పక్కకకు చూసిన చినపాప స్పందిస్తూ.. ఫీసుకారేజ్‌లో ఫీసు పోయిందని, ఇప్పడే ఎసేదానికి పోయినాడు పెద్దసుబ్బన్న కాసేపట్లో వస్తాదంటే నిల్చోనుండాం అంటూ మాటకలిపారు. కూలీనాళికి పోయినోళ్లంతా ఇప్పడే వస్తాఉండారు. మొగుళ్లు ఇంటికొచ్చే సరికి కాస్త అన్నం వండి పెడితే కదా..పిల్లోలు ఏమో ఆకలంటున్నారు. ముదనష్టం కరెంట్ ఇప్పడే పోయింది. కాస్త నీళ్లొస్తే తినేటప్పడు కావల్సుంటే ఎట్టా పౌర్ణమి దినాలు కదా..చందమామా వెలుతుర్లో కుర్చోని తినేస్తమక్కా... ఈ నీళ్లు ఎప్పడొస్తాయో ఏమో.. అంటూ పల్లవందుకొంది వారిలో ఓకావిడ. చందమామా అనేసరికి గుర్తొచ్చిందక్కా అంటూ అందుకుంది ఏడో తరగతి వరకు చదువకుని డ్వాక్రా సంఘం లీడరుగా ఉంటున్న కోబాకు పల్లవి. మనింజనీర్లు (మన ఇంజనీర్లు) చందమామపైకి రాకెట్‌ను పంపించారంటాక్క... అది మండలం దినాలు (41 రోజు) పోయి పోయి చందమామపైన మొన్ననే దిగిందంటా. ఆ రోజు చూడాలక్క పెదానమంత్రి కాడ నుంచి పసిబిడ్డ వరకు అందరూ ఆదే జూస్తా ఉన్నారు. మన మునిరెడ్డి చెల్లికొడుకు సామిరెడ్డిపల్లి అబ్బాయి గాదంకి కాడున్న రాడర్‌లో పని చేస్తున్నాడంటా.. ఆ అబ్బోడు వచ్చినాడని అందరూ టీవీ దక్కరే కుర్చోన్నారు. సందెకాడ ఆరైంది ఓ..అని అరుపులు..కేకలే.. ఏంట్రా సంగతి అడిగితే. చందమామపై మనోళ్ల రాకెట్ దిగింది అని చెప్పారు. ఇంకనుంచి చందమామపై ఏమి జరుగుతోంది. అది ఎట్టుంది. అక్కడేమేమి ఉండాయి. అన్ని ఆ రాకెట్ పుటోలు తీసి పంపిస్తాదంటా.. కొన్ని పుటోలు జూపించినాడక్క చందమామ పైన తెల్లగా ఉందక్క, మనూర్లో మట్టిలాగ లేదక్క.. అక్కడ మట్టి ఓ రకంగా ఉంది. ఇంక నుంచి మనోళ్లు మద్రాసుకు.. బెంగ్లురుకు పోయిచ్చినంత ఈజీగా చందమామపై వెళ్లొచ్చే రోజులు వస్తాయంట.. అంటూ తను తెలుసుకున్న కొద్ది విషయాలను వారితో పంచుకుంది. ఇక్కడ సేదం లేదు, పట్టణాల్లో పనులు లేవు... ఉన్నా... కూలీ కూడా సక్రమంగా ఇచ్చేరట్టుగా లేదు. పొద్దులుగూకులు కష్టపడి... సాయంత్రానికి పిడికెడు కూడు తిని పడుకునేందుకు కూడా ఇబ్బందులు పడే మనకు చందమామాలు.. రాకెట్లు ఎందుకక్కా... అంటూ నిష్టూరపోయింది ఇస్కోలు పిల్లలకు అన్నం పెట్టే సుబద్ర. ఇంతలో కరెంట్ వచ్చి..కొళాయిలో నీళ్లు రావడంతో పట్టుకుని వారి వారి దారిన వారు వెళ్లిపోయారు అమ్మలక్కలు.

తెలుగు విద్యార్థినికి ఉన్నత చదువుకు అవకాశం

ప్రజాశక్తి-దొరవారిసత్రం

ఉన్నత చదువులు చదవాలని, అత్యున్నత స్థాయిలో నిలవాలని, అనుకున్నది సాధించాలని, తల్లిదండ్రుల కోర్కె నెరవేర్చాలని ఆశయంతో విద్యారంగంలో ప్రత్యేకించి బాలికలదే పై చేయిగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే తిరుపతి జిల్లా దొరవారిసత్రంలో కాపురం ఉంటున్న కుంపటి రాజారావు, అనురాధ దంపతుల కుమార్తె నిఖిత ప్రాథమిక విద్యాభ్యాసం నుండే ప్రతిభ కనపరిచేది. అదే లక్ష్యంతో ఇంటర్(ఎంపీసీ) గ్రూపులో 1000 గాను 982 మార్కులు సాధించింది. మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ గ్రూపుల్లో నూటికి నూరు శాతంగా 600కు 600 మార్కులు సాధించి అటు అధికారుల, ఇటు కళాశాలల ప్రశంసలు అందుకుంది. ఉన్నత చదువులు సాగించాలనే లక్ష్యం నెరవేర నుంది. ఇంజనీరింగ్ విద్యాభ్యాసం కై అధర్ స్టేట్ కింద సౌత్ రీజియన్ కోటాలో పేరు ప్రఖ్యాతులు పొందిన చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో బీటెక్ కంప్యూటర్ కోర్సు కు అర్హత సాధించడం పై వారి బంధువులు కళాశాల యాజమాన్యం అభినందిస్తోంది. అన్నా యూనివర్సిటీ అంటేనే వామ్మో అక్కడ మనం చదవగలమా! ప్రవేశం దక్కుతుందా అనే ఎందరో అనుకునేవారు. అయితే అలాంటి పేరు గడించిన యూనివర్సిటీలో ఓ తెలుగు విద్యార్థినికి సులువుగా సీటు దక్కిందంటే ఆమె చదువులో చూపించిన ప్రతిభ అలాంటిది. అంతేకాకుండా తమిళనాడులోనే శివ సుబ్రహ్మణ్యం నాడార్ యూనివర్సిటీలోనూ, అదేవిధంగా తంజావూరులో ఉన్న శాస్త్ర ఇంజనీరింగ్ కాలేజీలో పెట్టిన ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలో సత్తా చాటి సీటు పొందేందుకు అవకాశం దక్కించుకుంది. కానీ ఆ విద్యార్థిని అన్నా యూనివర్సిటీలోనే చదువు కొనసాగించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభిలషిస్తోంది. ఈ విద్యార్థిని విద్యారంగంలో రాణించడానికి ప్రాథమిక స్థాయి నుంచి పునాదులు ఏర్పరచుకుంది. ఒకటవ తరగతి నుండి నాలుగవ తరగతి వరకు ఆది శంకర హై స్కూల్, ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు నాయుడుపేట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువు కొనసాగించింది. కాలేజీ విద్య మాత్రం నాయుడుపేటలోని విక్రమ్ జూనియర్ కాలేజీలో చదువు పూర్తి చేసి. మంచి విద్యార్థినిగా, ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నతమైన యూనివర్సిటీలో ఉన్నత చదువులకు ప్రవేశం పొందడంపై తల్లిదండ్రులతో పాటు, కళాశాల అధ్యాపకులు యాజమాన్యం కాలేజీ డైరెక్టర్ సుబ్బారెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తున్నారు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

గిడుగు జయంతి వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో శనివారం మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి నిర్వహించారు. గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 29న జరిగే తెలుగు భాషా దినోత్సవం రోజున బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, వేణుగోపాల్, దాసు, లక్ష్మయ్య, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు

మూలవేతనం పెంపుతో సెర్ప్ ఉద్యోగుల్లో ఆనందం

తిరుపతి టౌన్ : రాష్ట్ర సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ సంస్థలో (సెర్ఫ్) వివిధ స్థాయిలలో పనిచేస్తున్నటువంటి 4,569 మంది ఉద్యోగస్తులకు మూల వేతనంపై 23 శాతం పెంపుదల చేస్తూ జీవో నెంబర్ 64 ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. తిరుపతి జిల్లా డిఆర్డిఏ ఐకెపి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.డి జ్యోతి ఆధ్వర్యంలో సెర్ప్ ఉద్యోగులు అందరూ తిరుపతి మంత్రివర్యుల క్యాంపు కార్యాలయం డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లా సెర్ప్ నాయకులు పి. ప్రభావతి, మాధవి, గంగయ్య, దినిష్ రెడ్డి, గురునాధ రెడ్డి, రూతు, సింగన్న, రమేష్ పాల్గొన్నారు.

టాక్స్ చెల్లింపుదారులకు అవగాహన సదస్సు

తిరుపతి సిటీ : తిరుపతి సేల్స్ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్స్ అసోషియేషన్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సేల్ టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్ అసోసియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ట్యాక్స్ చెల్లింపుదారులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక హెూటల్ కెన్సెస్ తిరుపతిలో టాక్సేషన్‌పై ఒక రోజు సెమినార్‌ను తిరుపతి ఎమ్మెల్యే, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ప్రారంభించారు, ట్యాక్స్ చెల్లింపు దారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లారు. కొన్ని కొత్త రక జీవోల్ను, ప్రభుత్వాలు ఇస్తున్న నోటీసుల పై స్పష్టత కావాలని కోరారు. దీనిపై ఇన్కమ్ టాక్స్ అధికారులు , అసోసియేషన్ పెద్దలు సందేహాల నివత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాన్ స్టీవెన్‌సన్ పాత్ర- జాయింట్ కమీషనర్ సేల్స్ టాక్స్, చిత్తూరు. జితేంద్ర, అసిస్టెంట్ కమిషనర్, సెంట్రల్ జిఎస్టి , తిరుపతి సదస్సు చైర్మన్ టి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

నేడు 'రెవెన్యూ' అధికారులకు సర్వే పరీక్ష

తిరుపతి టౌన్ : ఈ నెల 27న ఆదివారం శ్రీ గోవింద రాజస్వామి ఆర్ట్స్ కళాశాల, తిరుపతి నందు గ్రామ రెవెన్యూ అధికారులకు సర్వే పరీక్ష జరగనుంది. అభ్యర్థులకు జెసి డికె బాలాజీ పలు సూచనలు చేస్తూ పరీక్ష హాల్ నందు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు.

సీఎంకు నాయీబ్రాహ్మణుల కృతజ్ఞత

తిరుపతి(మంగళం): రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తూ కీర్తి గడించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి నగర కమిటీ అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో నాయిబ్రాహ్మణులకు అవకాశం ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. రాష్ట్ర నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ గా ఉన్న సిద్ధవటం యానాదయ్యకు టిటిడి పాలక మండలి లో చోటు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. అనంతరం జ్యోతిరావుపూలే విగ్రహానికి అధ్యక్షులు గుండ్లూరు మహేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు రవిచంద్ర, సురేష్, చలపతి, పవన్, కమల్, నాగార్జున పాల్గొన్నారు.

'అమర రాజా స్కిల్ డెవలప్మెంట్'లో దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి : అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపకార వేతనంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించనున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను స్థాపించారు. ఇప్పటివరకూ 14 బ్యాచ్‌లుగా 1314 మంది నిరుద్యోగ యువత తమ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సంస్థలోనే పర్మినెంట్ ఉద్యోగ అవకాశం కల్పించారు. ప్రస్తుతం 17 బ్యాచ్‌ల్లో 1230 మంది శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఎంపికైన విద్యార్థులకు శిక్షణా కాలంలో మూడు నెలలకు 7,500, తదుపరి 21 నెలలు 11,453 నుంచి 11853 మంది వరకూ ఉపకార వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు ల9000024919, 9100477371 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పవన్ అభిమానుల రక్తదాన శిబిరం

గూడూరు రూరల్ : జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ రెండో తేదీ వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ తెలిపారు. శనివారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ, అఖిల భారత చిరంజీవి యువత, తిరుపతి పార్లమెంట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో రక్తదాన శిబిరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేకరించిన రక్తపు నిల్వలను నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్ , గూడూరు మండలం అధ్యక్షులు పారిచెర్ల భాస్కర్, నాయకులు నాగార్జున, ఇమ్రాన్, విష్ణు, సాయి, సనత్, స్వరూప్ సూర్య పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి -పెళ్ళకూరు

ప్రజలకు చట్టాలపై అవగాహన అవసరమని, అపుడే మోసపోకుండా ఉంటారని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి సంయుక్త అన్నారు. పెళ్లకూరు మండలంలోని తాళ్లాయిపాడు గ్రామ సచివాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త మాట్లాడుతూ ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాంసరీ నోట్ ఎలా రాయాలి? దాని విధివిధానం రాసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండల ఇన్‌ఛార్జి ఎస్ఐ శ్రీకాంత్, లాయర్లు సోమశేఖర్, కుమార్, చెంచు కృష్ణయ్య, పార్థసారథిరెడ్డి, సర్పంచి భర్త వీరకుమార్ పాల్గొన్నారు.

కార్మికులు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి రాఘవేంద్ర

పుత్తూరు టౌన్ : అసంఘటిత కార్మికులు ప్రభుత్వం కల్పించే చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవ అధికారి సంస్థ అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి ఎస్సీ రాఘవేంద్ర, పేర్కొన్నారు, పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణంలో రాష్ట్ర సేవాధికారి అధికారి ఆదేశాలు మేరకు అసంఘటిత కార్మికులు. తో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రాఘవేంద్ర మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు కార్మిక శాఖలో వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్మిక శాఖ అధికారి హేమచంద్ర మాట్లాడుతూ కార్మికులు ప్రమాదంలో గురి అయినప్పుడు పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సూచించారు.

స్విమ్స్ వైద్యులకు ఉద్యోగోన్నతులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో దీర్ఘకాలంగా పెండింగ్లో వున్న వివిధ విభాగాలలో పనిచేస్తున్న వైద్యులకు ఉద్యోగోన్నతులు కల్పించారు. టిటిడి ఈ వో ఎ.వి. ధర్మారెడ్డి చేతుల మీదుగా వైద్యులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పదోన్నతుల కోసం అభ్యర్థిస్తున్నారని, వారి అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని, వారి పనితీరుము. ప్రతిభను ప్రాదేశికంగా పదోన్నతులు కల్పించామన్నారు. ఉపకులపతి సదాభార్గవి మాట్లాడుతూ ఈవో ఆదేశాను సారం ఈ పదోన్నతుల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎవరికి ఎటువంటి అభ్యంతరం కలగకుండా చేశామన్నారు. ఈ పదోన్నతుల ప్రక్రియలో పూర్తిగా సహకరించిన స్విమ్స్ డీన్ డాక్టర్అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్.బిట్ల, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్‌లను అభినందించారు.

సభ్యత్వపు కిట్లు పంపిణీ : జివిఆర్

వెంకటగిరి : తిరుపతి జిల్లా వేంకటగిరి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ సభ్యత్వ కిట్లను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో జనం జనసేన పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వెయ్యి మంది సభ్యత్వం చేరి, సభ్యత్వ రుసుం రూ.500 చొప్పున కట్టారన్నారు. సభ్యత్వం ఉన్న వ్యక్తి మరణిస్తే ఐదు లక్షలు వస్తాయని, స్వల్ప గాయాలైతే 50వేలు అందజేస్తామన్నారు. సభ్యత్వంతో పాటు బ్యాగు, పవన్‌కల్యాణ్ ఆలోచనలు కలిగి ఉన్న పుస్తకం ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాముండి రాధమ్మ, రామారావు, అనిల్ పాల్గొన్నారు.

సిఆర్ రాజన్ టిడిపి తీర్థం

తిరుచానూరు : మాజీ సర్పంచ్ సిఆర్ రాజన్ టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో శనివారం ఉదయం అమరావతిలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వన్నియకుల క్షత్రియ కోశాధికారి బిసి నాయకుడు అయిన సిఆర్ రాజన్ చేరికతో చంద్రగిరి నియోజకవర్గంలో నూతన ఉత్సాహం చేకూరిందని ఆ పార్టీ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజనులకు దుస్తులు పంపిణీ

గూడూరు : రెండవ పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో శనివారం పీపుల్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గిరిజనులు, నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ట్రస్ట్ అధ్యక్షుడు పోతుగుంట మల్లి కార్జున్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గత మూడేళ్లుగా ఈ ప్రాంతంలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో వంద మంది వద్దులు, పిల్లలు మహిళలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ట్రస్ట్ సభ్యులు విజయమ్మ, అరుణ్ బాబు, మస్తానయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో అపార్టుమెంట్లో వసతులు కల్పించండి

గూడూరు రూరల్ : మౌలిక వసతులు లేకుండా టిడ్కో అపార్ట్మెంట్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోయారు. అయినా అధికారులు కాని, రాజకీయ నాయకులు గాని స్పందించడం లేదన్నారు. అన్ని వసతులు ఉన్నాయంటూ నివాసాలు ఇచ్చారని తమ ఇబ్బందులను ఎవరూ పట్టించుకోవడంలేదని గూడూరు గాంధీ నగర్ సమీపంలోని టిడ్కో అపార్ట్మెంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గూడూరు పట్టణం సమీపంలోని గాంధీనగర్ వద్ద టిడ్కో అపార్ట్మెంట్ నివాసాలను గత టిడిపి ప్రభుత్వంలో నిర్మించారు. చాలా సంవత్సరాలు నిరుపయోగంగా ఖాళీగా ఉన్నాయి. ఇటీవల వైసిపి ప్రభుత్వం అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని చెప్పి లబ్ధిదారులకు నివాసాలు కేటాయించారు. అపార్ట్మెంట్ వాసులు మాట్లాడుతూ పట్టణంలో అద్దె ఇళ్లల్లో ఉంటున్న తమకు సొంత ఇల్లు ఇచ్చారని ఆనందంతో ఇక్కడికి వచ్చామని తెలిపారు. నివాసాలకు నీళ్లు రావడంలేదని, వీధి లైట్లు లేవని, పాముల బెడద ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు .సమస్యలపై అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వసతులు లేక ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. వసతులు లేకుండా ఎందుకు తమకు ఇల్లు కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. అనేకమంది ముసలి వాళ్లు, వికలాంగులు ఉన్న రెండు , మూడో అంతస్తులో ఇల్లు ఇచ్చారని, కింద ఇళ్లన్నీ ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అధికారులు , రాజకీయ నాయకులు ఇప్పటికైనా స్పందించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

'రెడ్డి' పోయి 'రెడ్డి' వచ్చే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలూ కష్టపడిన బడుగు బలహీన వర్గాల వారిని మరోసారి మోసం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా మళ్ళీ రెడ్డినే నియమించడం అన్యాయమని టీడీపీ నేతలు మిన్నల్ రవి, ఉమేష్ రావు విమర్శించారు. పదవీకాలం పూర్తి చేసుకున్న వైవి సుబ్బారెడ్డి స్థానంలో మరో రెడ్డి నాయకుడైన కరుణాకర్ రెడ్డిని తితిదే ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా నియమించడం ద్వారా జగన్మోహన్ రెడ్డి తన సామాజిక వర్గ పక్షపాతాన్ని జాగ్రత్తగా కాపాడుకొని బిసి వర్గాల నోట్లో మట్టి కొట్టాడని మిన్నల్ రవి ఆరోపించారు. తన అధికార దాహం తీర్చుకోవడానికి ఎస్టీ, ఎస్సీ, బిసి సోదరులను విచ్చలవిడిగా వాడుకున్న జగన్మోహనుడు, తన రాజకీయ అవసరాలు తీరగానే బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులను చెత్త బుట్టలో పడేశాడని విమర్శించారు.

దొంగ ఓట్ల పాపం వైసిపిదే : నరసింహయాదవ్

తిరుపతి టౌన్ : ఇప్పటికే రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే దొంగ ఓట్ల పాపమని, ఏనాడూ టిడిపి అటువంటి నీచ సంస్కృతికి పాల్పడలేదన్నారు. వైసిపి వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. విలేకరుల సమావేశంలో నరసింహయాదవ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దొంగ ఓట్లకు సంబంధించి టిడిపిపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు. అడ్డదారుల్లో అందలమెక్కాలని వైసిపి చూస్తోందని విమర్శించారు. దొంగ ఓట్ల నమోదుకు సంబంధించి అన్ని ఆధారాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పిస్తామన్నారు. న్యాయ పోరాటం చేసేందుకూ వెనుకాడబోమని తేల్చి చెప్పారు.

ప్రజా జీవితానికి దగ్గరవ్వండి : డిఐజి

తిరుపతి సిటీ : రౌడీయిజాన్ని విడనాడి ప్రజా జీవితంలో గడపాలని రౌడీషీటర్లకు అనంతపురం రేంజ్ డిఐజి అన్ని రెడ్డి సూచించారు. జిల్లా పోలీసు అధికారులతో శనివారం అయిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలతో పాటు అసాంఘిక శక్తుల విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఈ నేరాల్లో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని, ఫోక్సో, తదితర కేసుల్లో అలసత్వం ఉండరాదన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, రాజేంద్ర, విమల కుమారి, ముని రామయ్య , ఎస్బి డిఎస్పి గిరిధర పాల్గొన్నారు.

ఎంఆర్పిఎస్ కార్యాలయం ప్రారంభం

యర్రావారిపాలెం : పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, నూతన కార్యాలయాన్ని ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై కె విశ్వనాథ్ శనివారం ఘనంగా ప్రారంభించినట్లు మండల ఎం ఎస్ పి అధ్యక్షులు పల్లిపాకు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంబడి రాధాకష్ణ, తురక అమర్నాథ్ వడ్డెర, గోపి, రాజేంద్ర పాల్గొన్నారు.

మహిళ సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

ఓజిలి : స్త్రీ శక్తి భవనంలో మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం ఏరియా కోఆర్డినేటర్ మురళి, ఎపిఎం నిర్మల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. 18వ వార్షిక మహాసభలో నూతనంగా అధ్యక్షురాలిగా కాకాని. రమాదేవి , కార్యదర్శిగా బండి లక్ష్మమ్మ, కోశాధికారిగా తుపాకుల సుబ్బమ్మ, ఉపాధ్యక్షురాలిగా నెమలపూడి మానస, సంయుక్త కార్యదర్శిగా మందపాటి పెంచలమ్మ ఎన్నికయ్యారు.

విదేశీ చదువుకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఓ పేద విద్యార్థి విదేశీ చదువుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి రూ.లక్ష సాయం చేశారు. శ్రీకాళహస్తి మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన శివకష్ణ నాయుడు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాల్సి ఉంది. అయితే ఆర్థిక పరిస్థితులు బాగోకపోవడంతో ఎంఎల్ఎను ఆశ్రయించడంతో లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. బాగా చదవాలని ఆశీర్వదించారు. రత్నం రెడ్డి, స్వర్ణ మూర్తి, హరి పాల్గొన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ ప్రారంభం

బిఎన్ కండ్రిగ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఏపీ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ను ప్రారంభిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు రమణయ్య శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలు చేత బడి మధ్యలో మానేసిన వారు. టెన్త్, ఇంటర్ ఫెయిల్ అయిన వారికి మళ్లీ చదువుకునే అవకాశం కల్పించటానికి సార్వత్రిక విద్య ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్స్ జరుగుతున్నాయని పూర్తి వివరాలకు 9502527708 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

శ్రీరామలో ఉమెన్స్ ఈక్వాలిటీ డే సెలబ్రేషన్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ఉమెన్స్ ఈక్వాలిటీ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిహేవిరియల్ థెరపిస్ట్, నెంబర్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ నెట్వర్క్ డాక్టర్ తోట అనుపమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజంలో మహిళలకు సమానత్వం, సమాన హక్కులను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఏ రంగంలోనైనా పురుషులతో సమానంగా మహిళలు తమ సేవలు అందిస్తున్నారన్నారు. సమాజంలో మహిళలు ఏ సమస్య అయినా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, కళాశాల డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జయచంద్ర, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ జి.చంద్రకళ, ఇఈఈఈ కన్వీనర్ డాక్టర్ ఏ.మునిశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్

మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వరప్రసాద్‌రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి చెందాలని, నేటి పరిస్థితుల్లో ఎంతోమంది వీరవనితలు ఎన్నో సాధించారన్నారు. లింగ సమానత్వం లేనప్పుడు స్థిరమైన సమానత్వ భవిష్యత్తు ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నం మురళి, బీసీ సంఘం నాయకుడు భాస్కర్ గౌడ్ , కొమ్మనేటూరు సర్పంచ్ గోపాల్ వీర రాఘవయ్య పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి ముఖ్యం : విసి భారతి

క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్‌లో అగ్రగామి క్రీడా కార్యక్రమం అయిన ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. 2023 ఆగస్టు 26, 27 తేదీల్లో జరిగిన ఈ ఈవెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 150 మంది మహిళా అథ్లెట్లు పాల్గొన్నారు, ఈ టోర్నమెంట్‌ను శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, భారత క్రీడా మంత్రిత్వ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించారు. పెన్కాక్ సిలాట్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి ప్రారంభించారు. పెన్‌కాక్ సిలాట్ గేమ్, ఉపయోగాల గురించి తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజిని, చిత్తూరు జిల్లా పెన్కాక్ సిలత్ అసోసియేషన్ చైర్మన్ చంద్రశేఖర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధిపతి ప్రొఫెసర్ జి సారా సరోజిని పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో ఘనంగా ఫిట్ ఇండియా

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జాతీయ క్రీడ దినోత్సవం వేడుకల కార్యక్రమాన్ని ప్రముఖ హాకీ క్రీడా కారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల జాతీయ సేవా పథకం సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలన్నారు. ఇందు కోసం ప్రతి ఒక్కరు రోజులో 30 నిముషాలు దేహ ధారుఢ్య వ్యాయామాలను విధిగా చేయాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది విద్యార్థులు ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డా. రెడ్డి శేఖర్, డా. సరళ, డా. సంతోష్, వ్యాయామ విద్య విభాగం ప్రొఫెసర్ డా. రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎంఎల్ఎ

గూడూరు టౌన్ : పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో క్రీడాకారులకు కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ రావు వెల్లడించారు. ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో రాబోయే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీచర్స్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే వరప్రసాద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల మానసిక, శారీరక ఉల్లాసం పెంపొందించు కోవచ్చని అన్నారు. పిల్లలను క్రమశిక్షణతో చదివించి మంచి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, శ్రీనివాసులు ,రాము, సతీష్ రెడ్డి, రామ్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి- వెంకటగిరి రూరల్

ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనేవారు శక్తివంచన లేకుండా పాల్గొని విజయం కైవసం చేసుకోవాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. గుణకళ లక్ష్మీ ప్రసన్న ఛారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో యువసేన ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిగే ఆటల పోటీల్లో భాగంగా శనివారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. తాను విద్యార్థి దశ నుంచి ఫుట్‌బాల్ ప్లేయర్‌నని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ దొంతు శారద, మున్సిపల్ వైస్ చైర్మన్ చాతరాసి బాలయ్య, పట్టణ వైసిపి అధ్యక్షులు, కౌన్సిలర్ గుమ్మల్లపు ఢిల్లీ బాబు, ధనియాల రాధమ్మ యువసేన అధ్యక్షుడు గిరీష్ రెడ్డి పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నాపేరు మావిల్లపల్లి అమృత నా పాస్‌పోర్టు పోయినది. నాపాస్‌పోర్టు నెం. **U9667192** నేను జెరాక్స్ కోసం తేది. 20. 08. 2023న మాగ్రామమైన పిగిలాం నుండి వెంకటగిరికి వస్తుండగా మార్గమధ్య పాస్‌పోర్టు కనబడలేదు. నాపాస్‌పోర్టు కనబడితే నా ఫోన్ నెం. **9959086546** అందించగలరని మనవి.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE:: PALAMANER: CHITTOOR DISTRICT
H.M.O.P. No. 63 of 2023

Between:
Smt. A.Lavanya ... petitioner
And:
J.Vamsikrishna @Siva Vamsikrishna ... Respondent

NOTICE TO RESPONDENT

J.Vamsikrishna @Siva Vamsikrishna
S/o. Late J.Srihari Rao,
C/o. B.Chandrasekhar,
Auto Nagar, Tirupati town and District,
Andhrapradesh State.

Sir,
Please take notice that the petitioner filed the above case against you for Decree of divorce. The above case is posted to 8.9.2023 for your appearance before the said Court at 10.30 A.M. Please be present on that day before the said Court either in person or through your Advocate, failing which, the matter will be decided exparte

N.Narayana Reddy, B.Com.,B.L.,
Smt. K.Maheswari, B.A.,B.L.,
Advocates, Palamaner.
Chittoor District.

గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P.No. 18/2023

Bogadapati Mallikarjuna Rao ...పిటిషనరు
Vs
1. Chevireddy Srinivasulu Reddy and others ...రెస్పాండెంట్స్
To
R1. Chereddy Srinivasulu Reddey S/o Chandra Reddy
R2. Chereddy Krishna Reddy S/o Chandra Reddy
R3. Chereddy Leelamma w/o Chandra Reddy residents of Flat No 201, Elite Towers, opp.to Divya Function Hall, Potupalem Road, Guduru, Tirupati Dt.
R4. Dorsala Pavan Kumar Reddy, S/o Gurivi Reddy, D.No 12/50, Acharla Colony, Gopavaram, Cuddapah Dt.

పై నెంబరు IP నందు 1వ రెస్పాండెంటు తనకు ఉన్న బాకీలు కప్పిపుచ్చి తన పేరుతో ఉన్న ఆస్తిని బాకీ దార్లకు చెందకుండా చేయాలనే దురుద్దేశముతో తన పేరుతో ఉన్న ఆస్తిని రెస్పాంఎంట్లు 1,2 మరియు 3 కలిసి 4వ రెస్పాండెంటు పేరుతో నామ మాత్రపు పత్రం వ్రాసినందున సదరు విక్రయ పత్రం తేది.19-06-2023ని రద్దు చేయమని మరియు 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంట్ గా ప్రకటించమని కోరుచూ పై నెంబరు IP దాఖలు చేసినందున రెస్పాండెంట్లు నోటీసులకు గాను తేది.08-11-2023 వాయిదా వేసియున్నారు. కావున పై నెంబరు IP విషయమై రెస్పాండెంట్లుకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు ఎదుట పై తేదీన ఉదయం 10.30 గంllలకు హాజరై తెలుపుకోవలసినది. లేని ఎడల ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

టి.రఘురామిరెడ్డి
పిటిషనరు తరపున న్యాయవాది
గూడూరు